# 2021-22 ఆర్ధిక సంవత్సరానికి ఏపి అప్పులు రూ.3,72,503 కోట్లు

అమరావతి మార్చ్ 24 (ఎక్సం ప్రెస్ న్యూ స్);: 2022 మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ఆర్ధిక స్థితిగతులపై ఆడిట్ నివేదికను కంప్ట్రోలర్ ఆడిట్ జనరల్ కార్యాలయం సమర్పించింది. 2021–22 ఆర్ధిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పులు రూ.3,72,503 కోట్లుగా ఉన్నాయని పేర్కొంది. ఇందులో 90 శాతం మేర రుణాలు.. 13.99 శాతం వడ్డీ తో తీసుకున్నవే కావడం గమనార్హం. 2018 నుంచి 2022 వరకూ అంతర్గత రుణాలు 77.54 శాతం మేర పెరిగాయి. గడిచిన 5 ఏళ్లలో తలసరి రుణం 61 శాతం మేర పెరిగింది, బడ్జేటేతర రుణాలు కూడా కలిపితే తలసరి రుణ భారం 92,797గా నమోదైంది. వచ్చే ఏడేళ్లలోగా రాష్ట్ర ప్రభుత్వం 1,29,817 కోట్ల రుణాల్ని తీర్చాలని కాగ్ తన నివేదికలో వెల్లడించింది.

కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చిన 6,356 కోట్ల రూపాయల గ్రాంట్ మురిగిపోయింది. గత ఏడాదితో పోలిస్తే చెల్లించాల్సిన రుణాలు 24,257 కోట్ల రూపాయల మేర పెరిగాయి. బడ్జేటేతర రుణాలు 1,18,394 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. డిస్కమ్‌లకు, నీటి పారుదల ప్రాజెక్టులకు చెల్లించాల్సిన బకాయిలు మరో 17,804 కోట్లుగా ఉంది. వీటిని బడ్జెట్‌లో చూపక పోవటంతో కీలకమైన మౌలిక సదుపాయల కల్పనా నిధులపై శాసనసభ నియంత్రణ కోల్పోయేందుకు కారణమైంది. 2021–22 ఆర్ధిక సంవత్సరంలో ఏపీ 18.47 శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటు నమోదు చేసింది. 2021లో ఏపీ ఎఫ్ఆర్బీఎం చట్టాన్ని సవరించింది. తద్వారా ఆర్ధిక రుణ పరిమితి పెంచుకునే ప్రయత్నం జరిగిందని కాగ్ రిపోర్ట్ పేర్కొంది. రూ.688 కోట్లు రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయమని తప్పుగా వర్గీకరించారు. నవరత్నాల్లో భాగంగా వైఎస్ఆర్ గృహవసతి పథకాన్ని మూలధన వ్యయంగా ప్రభుత్వం చూపింది. లబ్దిదారులకు ఇచ్చే ఇళ్లస్థలాలు ఇళ్లను రెవెన్యూ వ్యయంగా చూపాల్సి ఉంది. బడ్జెట్‌లో చూపని అదనపు రుణాలు పరిమితి కంటే అధికంగా ఉన్నాయి. స్మార్ట్ పట్టణాలు, కృషి వికాస్ యోజన, జాతీయ ఆరోగ్య మిషన్ లాంటి పథకాలకు రాష్ట్ర వాటా విడుదల కాకపోవటం వల్ల అవి సరిగ్గా అమలు కాలేదు. 3540 కోట్లు విడుదల చేయాల్సి ఉన్నా రాష్ట్రం వివిధ పథకాలకు తన వాటా విడుదల చేయలేదు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో కేపిటల్ వ్యయం తక్కువగా ఉంది. ఇది భౌతిక ఆస్తుల కల్పనపై ప్రభావాన్ని చూపి దీర్ఘకాల అ?ర్ధికాబివృద్ధి కుంటుపడే అవకాశముందని కాగ్ తన నివేదికలో తెలిపింది.

# హిందూ మహాసముద్రంలోని లోతైన సముద్ర జీవులు మరియు నిర్జీవ వనరులపై మంచి అవగాహన

న్యూఢిల్లీ, మార్చి 24:కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ ఒ టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్, పీ ఎం ఓ, సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, లోతైన సముద్రపు మిషన్ హిందూ మహాసముద్రం యొక్క లోతైన సముద్ర జీవన మరియు నిర్జీవ వనరులను బాగా అర్ధం చేసుకోవడానికి ఉద్దేశించబడింది, తద్వారా నీలి ఆర్థిక వ్యవస్థ పై ప్రయత్నాలకు సహాయం చేస్తుంది.

ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానంలో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ డీప్ ఓషన్ మిషన్ అనేది లోతైన సముద్ర సాంకేతికత అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే బహుళ–మంత్రిత్వ, బహుళ–రంగ కార్యక్రమం, ఇందులో 6000 మీటర్ లోతు నీటిలో మానవసహిత సబ్‌మెర్సిబుల్ తో పాటు సముద్రపు మైనింగ్, లోతైన సముద్ర ఖనిజ వనరులు మరియు సముద్ర జీవవైవిధ్యం యొక్క అన్వేషణ, సముద్ర వాతావరణ మార్పు సలహా సేవల అభివృద్ధి, లోతైన సముద్ర సర్వేలు మరియు అన్వేషణ మరియు సముద్ర జీవశాస్త్రంలో సామర్థ్యం పెంపుదల వంటి సాంకేతికతల అభివృద్ధి ఉంటుంది.

ముగ్గురిని తీసుకెళ్లేందుకు మానవసహిత సబ్‌మెర్సిబుల్ ఉప వ్యవస్థల రూపకల్పన మరియు అభివృద్ధి పూర్తయిందని, అనుసంధానం పురోగతిలో ఉందని మంత్రి తెలిపారు. మైనింగ్ మెషిన్ డిజైన్ సిద్ధంగా ఉంది మరియు 2024–26లో ప్రదర్శన ట్రయల్ ప్రణాళిక సిద్ధం చేయబడింది. సముద్ర జీవవైవిధ్యం యొక్క అన్వేషణ, సముద్ర వాతావరణ మార్పుల సలహా సేవలను అభివృద్ధి చేయడం మరియు లోతైన సముద్ర సర్వేల కోసం బహుళ విభాగాల పరిశోధన నౌకను కొనుగోలు చేయడం వంటి కార్యకలాపాలు పురోగతిలో ఉన్నాయి.

మిషన్ కింద అభివృద్ధి చేయబడిన సాంకేతికతలు మహాసముద్రాల అన్వేషణలో సహాయపడతాయని మరియు శక్తి, మంచినీరు మరియు వ్యూహాత్మక ఖనిజాలు వంటి నిర్జీవ వనరులను ఉపయోగించుకోవడంలో సహాయపడతాయని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. సముద్ర మట్టం, తుఫానుల తీవ్రత మరియు తరచుదనం మొదలైన వాటి గురించి మిషన్ యొక్క నిలువు 2 కింద అభివృద్ధి చేయవలసిన సలహాలు భారతీయ తీర ప్రాంతాల సామాజిక మరియు ఆర్థిక ప్రయోజనాలకు ఉపయోగపడతాయి. కోబాల్ట్, నికెల్, కాపర్ మరియు మాంగనీస్ వంటి వ్యూహాత్మక ఖనిజాల కోసం అన్వేషణ భవిష్యత్తులో ఈ వనరులను వాణిజ్యపరంగా వెలికితీసేందుకు మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు. సముద్ర ఉష్ణ శక్తి మార్పిడి పై అధ్యయనాలు సముద్ర ప్రాదేశిక శక్తి మరియు మంచినీటి ఉత్పత్తి కోసం ఉద్దేశించబడ్డాయి.

# కలెక్టర్‌ను ఘనంగా సత్కరించిన సెర్ఫ్ఉద్యోగులు




ఖమ్మం,మార్చి 24: (నేటనిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా సెర్ఫ్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించింది. రాష్ట్ర ప్రభుత్వం20 సంవత్సరాలుగా పనిచేస్తున్న సెర్ఫ్ కాంట్రాక్టు ఉద్యోగులకు వేతన స్కెలు వర్తింపజేస్తూ మార్చి18 న ఉత్తర్వులు జారీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని సంతోషాన్ని జాయింట్ యాక్షన్ కమిటీ కలెక్టర్ తో పంచుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, మరింత బాధ్యతగా, మెరుగ్గా పనిచేసి శాఖకు మంచిపేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో విద్యాచందన, ఏపీడి జయశ్రీ, డిపిఎం రేవతి, దర్గయ్య, సెర్ఫ్ యూనియన్ల అధ్యక్షులు జి.చిన్న వెంకటేశ్వర్లు, నరేందర్ రెడ్డి, సుభద్ర, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తిరుమల రావు, పుల్లారావు, హరికృష్ణ, భాస్కర్, లక్ష్మణ్ రావు, పెద్దపాక వెంకటేశ్వర్లు, మోహన్, వెంకట రామారావు, రాయల శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ..వైసీపీకి షాక్

నెల్లూరు మార్చ్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జిల్లాలో రోజు రోజుకు టీడీపీకి బలం పెరుగుతోంది. వైసీపీని అధిష్టానాన్ని దిక్కిరిస్తూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముప్పుతిప్పలు పెడుతున్నారు. శ్రీధర్‌రెడ్డి టీడీపీలో చేరలేదు కానీ.. వచ్చే ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేస్తానని ప్రకటించారు. రానున్న రోజుల్లో కోటంరెడ్డి టీడీపీలో చేరుతారనే ప్రచారం కూడా ఉంది. కోటంరెడ్డి ఇలా ఉంటే ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి టీడీపీలో చేరి వైసీపీకి షాకిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో గిరిధర్‌రెడ్డి టీడీపీలో చేరారు. గిరిధర్‌రెడ్డికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి చంద్రబాబు ఆహ్వానించారు. గిరిధర్‌రెడ్డి టీడీపీ చేరుతున్న నేపథ్యంలో నెల్లూరు నగరంలో చంద్రబాబు, లోకేష్ ఫొటోలున్న ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. గిరిధర్‌రెడ్డి నెల్లూరు నుంచి భారీ కాన్వాయ్‌తో తాడేపల్లి వెళ్లి టీడీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో నెల్లూరు జిల్లాను అధికార వైసీపీ క్లీన్ చిప్ చేసింది. కానీ ఇప్పుడు ఆ పార్టీకి జిల్లాలో గడ్డు రోజులు ఎదురవుతున్నాయనే చెప్పవచ్చు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆనం కుటుంబానికి చెందిన రామనారాయణరెడ్డి వైసీపీ ప్రభుత్వంపై, జగన్‌మోహన్‌రెడ్డి పై ధిక్కార స్వరం వినిపించారు. ఆ వెనువెంటనే తన ఫోన్ ట్యాపింగ్ చేశారనే ఆవేదనతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసీపీ నుంచి నిష్క్రమిస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. అధికార పార్టీకి చెందిన ఈ ఇద్దరు నాయకులు జగన్‌రెడ్డిపై, ఆయన ప్రభుత్వంలోని ఇతర ప్రముఖులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రస్తుతానికి వీరి తిరుగుబాటు ప్రభావం రాష్ట్రమంతా కనిపించక పోయినా లోలోన రగిలిపోయే ఎంతోమంది వైసీపీ నాయకుల గొంతులకు జీవం పోసిందనే వాదన వినిపిస్తోంది. ఆత్మాభిమానం దెబ్బతీసే పరిస్థితులు ఎదురైనప్పుడు తిరుగుబాటు చేయడం నెల్లూరు జిల్లా ప్రత్యేకం. అందుకు కారకులెవరైనా సరే... వారెంతటివారైనా సరే... చివరికి రాజకీయంగా జీవితం ఇచ్చినవారైనా సరే.. తిరగబడి ఎదురు నిలవడం నెల్లూరు నేతల నైజం.

నెల్లూరు రాజకీయాలు రాష్ట్ర రాజకీయాల్లో ఎప్పుడూ హాట్ టాపిక్‌గానే నిలుస్తూ ఉంటాయి. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయం వెనుక నెల్లూరు జిల్లాకు చెందిన ఆనం రామనారాయరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో పాటు మరో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారనే చర్చ కూడా సాగుతోంది. వాస్తవానికి ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై వైసీపీ ఎప్పుడో ఆశలు వదులుకుంది. మిగిలిన ఓట్లన్నీ పడతాయనే అంచనాతోనే ఏడు స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. కానీ వారిలో మరో ఇద్దరు 'క్రాస్' ఓటింగ్ చేసేశారు. నికరంగా తమకు మిగిలిన 19 మందితోపాటు వైసీపీలోని అసంతృప్త ఎమ్మెల్యేలు ఇద్దరు తమకే ఓటేస్తారని టీడీపీ భావించింది. 21 ఓట్లు గ్యారెంటీగా పడే అవకాశముందని పోటీకి దిగింది. వైసీపీలోని అసంతృప్త ఎమ్మెల్యేల్లో మరొక్కరు ఓటు వేస్తే గెలుపు ఖాయమని అంచనా వేసింది. కానీ అనూహ్యంగా రెండు అదనపు ఓట్లు పడ్డాయి. దీంతో 'ఆ ఇద్దరు ఎవరు?' అనే దిశగా సర్వత్రా చర్చ జరుగుతోంది. నెల్లూరు జిల్లాలో ఒక్కొక్కరుగా అధిష్టానంపై తిరుగుబాటు చేయడంతో ఇవన్నీ టీడీపీకి ప్లస్‌గా మారుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో జిల్లా రాజకీయాల్లో కచ్చితంగా మార్పులు వస్తాయని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. ముమ్ముందు జిల్లా వైసీపీలో ఇంకెందరు ఎమ్మెల్యేలు తమ అసంతృప్తిని వెల్లగక్కుతారో వేచి చూడాలి మరి.

# క్షయ నిర్మూలనలో నిజామాబాద్ జిల్లాకి జాతీయ స్థాయిలో బంగారు పతకం




నిజామాబాద్, మార్చి 24:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా క్షయ నియంత్రణ విభాగం ద్వారా జిల్లాలో విస్తృతంగా క్షయ నిర్మూలన కార్యక్రమాల్ని నిర్వహించి టీబీని, నూతన క్షయ వ్యాధిగ్రస్తులను 60 శాతం వరకు నిర్మూలించడంతో నిజామాబాద్ జిల్లాకి జాతీయ స్థాయిలో బంగారు పతకనీ అవార్డు వచ్చింది. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్స వాన్ని పురస్కరించుకొని కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారణాసిలో నిర్వహించిన జాతీయస్థాయి ఉత్సవాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం సుద ర్శనం నిజామాబాద్ జిల్లాలో 60 శాతం నూతన టీబీ వ్యాధి గ్రస్తులని తగ్గించడంతో బంగారు పతకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మనసుకు మాండవీ యం చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్రం నుండి టీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, టిబి జిల్లా సమన్వయకర్త రవి గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎం హెచ్ఓ డాక్టర్ ఎం సుదర్శనం మాట్లాడుతూ క్షయ వ్యాధి నియంత్రణలో జిల్లాకు వరుసగా గత మూడు సంవత్సరాల నుండి జాతీయ స్థాయిలో అవార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు గతం లో మొదటగా2020 సం" కు గానూ కాంస్య పథకం ఢిల్లీలో, 2021 సంవత్సరం కు రజత పతకం ఢిల్లీలో గత సంవత్సరం 2022 కు బంగారు పతకం వారణాసిలో రావడం జరిగిందన్నారు. ఇటీవలే టీబి నియంత్రణలో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మూడు అవార్డులు రావడం జరిగిందన్నారు. నేడుఈ అవార్డుని ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని పవిత్ర పుణ్యస్థలం వారణాసి లో నిర్వహించిన కార్యక్రమంలో తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా నిరంతరం పని చేయడం జరుగుతున్నదని ఈ సందర్భంగా భవిష్యత్తులో నిజాంబాద్ జిల్లాలో100% నూతన కేసులు నమోదు కాకుండా క్షయ రహిత జిల్లాగా నిజామాబాద్ ని మారుస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇందులో భాగస్వా ములైనట్టి క్షయ నియంత్రణ విభాగ సిబ్బంది, వైద్య సిబ్బం ది, ఆశా కార్యకర్తలు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు రెడ్ క్రాస్,సూర్య హెల్త్ ఆర్గనైజేషన్, ప్రజా ప్రతినిధులు జిల్లా ప్రజలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# భారతదేశంలో 79.4 మిలియన్ టన్నులకు పెరిగిన కార్బన్ స్టాక్

న్యూఢిల్లీ, మార్చి 24:చెట్టు ద్వారా కార్బన్ సీక్వెస్ట్రేషన్ యొక్క పరిమాణం.. చెట్ల జాతులతో సహా వివిధ పర్యావరణ మరియు భౌతిక కారకాలపై ఆధారపడి ఉంటుంది. ఇండియా స్టేట్ ఆఫ్ ది ఫారెస్ట్ రిపోర్ట్ (ఐఎస్ఎఫ్ఆర్)– 2021 ప్రకారం అడవులలో మొత్తం కార్బన్ స్టాక్ 7,204 మిలియన్ టన్నులుగా అంచనా వేయబడింది. ఇందులో 529.47 మిలియన్ టన్నుల కార్బన్ స్టాక్ ప్లాంటేషన్ /అటవీ వెలుపల చెట్లలో గుర్తించబడింది. 2019 నాటి చివరి అంచనాతో పోలిస్తే దేశంలోని కార్బన్ స్టాక్‌లో 79.4 మిలియన్ టన్నుల పెరుగుదల ఉంది. వార్షిక పెరుగుదల 39.7 మిలియన్ టన్నులకు సమానంగా ఉంది. ఇది 145.6 మిలియన్ టన్నుల అూ2వనకి సమానం. వాతావరణ మార్పుల విషయమై ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ (యుఎన్ఎఫ్సీసీ) భారతదేశం ఒక భాగస్వామి. పారిస్ ఒప్పందం (ఎన్.డి.ఎ.ఐ.ఎ.పి.ఎ) లోని ఆర్టికల్ 6 అమలు కోసం జాతీయంగా నియమించబడిన అథారిటీ నోటిపై చేయబడింది, ఇది కార్బన్ ట్రేడింగ్ కోసం పారిస్ ఒప్పందంలోని ఆర్టికల్ 6 ప్రకారం ప్రాజెక్టల ఆమోదపు ఆదేశాన్ని కలిగి ఉంది. అలాగే, ఒక భారతీయ కార్బన్ మార్కెట్ (ఐసీఎం) ఇంటర్–ఎలియా ఆఫ్‌సెట్ మెకానిజంను కలిగి ఉంటుంది. ఆఫ్‌సెట్ మెకానిజం కింద, రైతులు మరియు గ్రామ పంచాయతీలతో సహా సంస్థలు కార్బన్ క్రెడిట్‌లను ఉత్పత్తి చేయవచ్చు మరియు విక్రయించవచ్చు. ఈ సమాచారాన్ని పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే రాజ్యసభకు ఇచ్చిన ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

# మార్చి నెల 25 న కర్నాటక ను సందర్శించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మార్చి 24:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 మార్చి నెల 25 వ తేదీ నాడు కర్నాటక ను సందర్శించనున్నారు. ఉదయం పూట ఇంచుమించు 10 గంటల 45 నిమిషాల వేళ కు ప్రధాన మంత్రి చిక్కబళ్ళాపుర లో శ్రీ మధుసూదన్ సాయి ఇన్స్ టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎండ్ రిసర్చ్ ను ప్రారంభిస్తారు. బెంగళూరు మెట్రో లో భాగం గా ఉన్న వైట్ ఫీల్డ్ (కడుగోడి) నుండి కృష్ణరాజపుర మెట్రో లైను ను మధ్యాహ్నం పూట దాదాపు గా ఒంటి గంట వేళ కు ప్రధాన మంత్రి ప్రారంభించి, మెట్రో లో ప్రయాణిస్తారు కూడాను.

ఈ ప్రాంతం లోని విద్యార్థులకు కొత్త అవకాశాల ను అందుకోవడం లో తోడ్పాటు ను అందించేందుకు మరియు తక్కువ ఖర్చు తో కూడిన ఆరోగ్య సంరక్షణ ను అన్ని వర్గాల వారి కి అందుబాటు లోకి తెచ్చేందుకు ఉద్దేశించినటువంటి ఒక కార్యక్రమం లో భాగం గా, శ్రీ మధుసూదన్ సాయి ఇన్స్ టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎండ్ రిసర్చ్ (ఎస్ఎమ్ఎస్ఐఎమ్ఎస్ఆర్) ను ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. దీనిని చిక్కబళ్ళాపుర లోని ముద్దెనహళ్ళి వద్ద గల సత్య సాయి గ్రామం లో శ్రీ సత్య సాయి యూనివర్సిటీ ఫార్ హ్యూమన్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతం లో నెలకొన్నటువంటి మరియు వైద్య విద్య ను, ఆరోగ్య సంరక్షణ ను వ్యాపార పరిధి నుండి తప్పించాలి అనేటటువంటి దృష్టికోణం తో ఏర్పాటు చేసినటువంటి ఎస్ఎమ్ఎస్ఐఎమ్ఎస్ఆర్ వైద్య విద్య ను మరియు నాణ్యత కలిగిన వైద్య చికిత్స సంబంధి సంరక్షణ ను అందరికీ పూర్తి ఉచితం గా అందజేయనుంది. ఈ సంస్థ 2023 విద్య సంవత్సరం నుండి పని చేయడం ప్రారంభిస్తుంది.

దేశం అంతటా ప్రపంచ శ్రేణి పట్టణ ప్రాంత గతిశీలత సంబంధి మౌలిక సదుపాయాల ను అభివృద్ధి పరచే విషయం లో ప్రధాన మంత్రి ప్రత్యేక శ్రద్ధ ను తీసుకొంటున్నారు. దీనికి అనుగుణం గానే, బెంగళూరు మెట్రో రెండవ దశ లో భాగం గా13.71 కిలో మీటర్ ల మేర వైట్ ఫీల్డ్ (కడుగోడి) మెట్రో నుండి కృష్ణరాజపుర మెట్రోలైన్ రీచ్–1 విస్తరణ పథకాన్ని వైట్ ఫీల్డ్ (కడుగోడి) మెట్రో స్టేశన్ లో ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. సుమారు గా 4250 కోట్ల రూపాయల ఖర్చు తో నిర్మాణం అయిన ఈ మెట్రో లైను ను ప్రారంభించడం బెంగళూరు లో ప్రయాణికుల కు స్వచ్ఛమైనటువంటి, సురక్షితమైనటువంటి, వేగవంతం అయినటువంటి మరియు సౌకర్యవంతం అయినటువంటి ప్రయాణ సదుపాయాన్ని అందుబాటు లోకి తీసుకు రావడం తో పాటు గతిశీలత లో సౌలభ్యాన్ని వృద్ధి చెందింప చేస్తూ నగరం లో ట్రాఫిక్ రద్దీ ని కూడాను తగ్గిస్తుంది.

# కృష్ణయ్య మృతిపట్ల మంత్రి పువ్వాడ సంతాపం



ఖమ్మం,మార్చి 24: (నేటినిజం ప్రతినిధి): రిటైర్డ్ ఎంఆర్వో గుంటుపల్లి వేణుగోపాల్ రావు తండ్రి గుంటుపల్లి కృష్ణయ్య(102)మృతి పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు.

నగరంలోని 55వ డివిజన్ బ్యాంక్ కాలనిలోని వారి నివాసంలో ఉంచిన కృష్ణయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# భారత హిమాలయ ప్రాంతంలోని 13 రాష్ట్రాలలో 92 ఎకో- సెన్సిటివ్ జోన్లు

న్యూఢిల్లీ, మార్చి 24:రక్షిత ప్రాంతాలలో జీవవైవిధ్యాన్ని నిర్వహించేందుకు, సంరక్షించేందుకు పర్యావరణ, అటవీ, పర్యావరణ మార్పు మంత్రిత్వ శాఖ రక్షిత ప్రాంతాల చుట్టూ ఎకో– సెన్సిటివ్ జోన్‌లు (ఇఎస్‌జెడ్ – పర్యావరణ సున్నిత జోన్)లను నోటిఫై చేసింది. వన్యప్రాణ పరిరక్షణ వ్యూహంలో భాగంగా, 2002వ సంవత్సరంలో రక్షిత ప్రాంతాల చుట్టూ ఉన్న ప్రాంతాన్ని రక్షిత ప్రాంతాల (పిఎ) చుట్టూ మరింత రక్షణను కల్పించేందుకు, రక్షిత బఫర్‌ను సృష్టించేలా ఎకో సెన్సిటివ్ జోన్‌లను నోటిఫై చేయాలని నిర్ణయించింది. ప్రత్యేక పర్యావరణ వ్యవస్థలకు ఒకరకమైన విఘాత శోషకంగా (షాక్ అబ్సార్బర్) రక్షిత ప్రాంతాలు లేదా ఇతర సహజ ప్రాంతాలను అత్యధిక రక్షిత నుంచి తక్కువ రక్షణ అవసరమైన ప్రాంతాల మధ్య పరివర్తన జోన్‌గా సృష్టించడం అన్నది ఇఎస్‌జెడ్‌లను ప్రకటించడం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం. అంతే కాకుండా, పర్యావరణ ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలలో జీవవైవిధ్యాన్ని సంరక్షించేందుకు, సంరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ అవసరమైన ప్రత్యేక జీవ వనరులు ఉన్నందున మంత్రిత్వ శాఖ పర్యావరణపరంగా సున్నిత ప్రాంతాలు (ఇఎస్ఎ)లను నోటిఫై చేసింది.

పర్యావరణం, అడవులు, పర్యావరణ మార్పు (ఎంఒఇఎఫ్ ఒసిసి) మంత్రిత్వ శాఖ రూపొందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయా రాష్ట్రాలు జాతీయ పార్కులు, వన్యప్రాణ ఆశ్రయాలు చుట్టూ ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఇఎస్‌జెడ్‌లుగా ప్రకటించేందుకు సర్వేను, గుర్తింపును నిర్వహించాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు, సూచనల ఆధారంగా, పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 లోని సెక్షన్ 3లోని ఇఎస్‌జి నోటిఫికేషన్ కింద ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు జోనల్ మాస్టర్ ప్లాన్ (జెడ్ఎంపి)ను రూపొందించేందుకు మార్గదర్శకాలను అందిస్తుంది. దీనితోపాటుగా, సంబంధిత ఇఎస్‌జెడ్‌కి సంబంధించి జోనల్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా పర్యాటక మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయడం తప్పనిసరి చేస్తుంది. ఇప్పటివరకూ, భారత హిమాలయ ప్రాంతం విషయానికి వస్తే 13 రాష్ట్రాలలో 2 ఇఎస్ఎలను, 92 ఇఎస్‌జెడ్‌లను నోటిఫై చేయడం జరిగింది.

.ఈ సమాచారాన్ని పర్యావరణం, అడవులు, పర్యావరణ మార్పు శాఖల సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే బుధవారంనాడు రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు.

# క్వాంటమ్ కంప్యూటింగ్, ఐటీ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కలిసి పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనున్న యూఐడీఏఐ, సెట్స్

న్యూఢిల్లీ, మార్చి 24:డీప్ టెక్ రంగంలో పరికరాలు, ఉత్పత్తుల అభివృద్ధికి దోహదపడే పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను సంయుక్తంగా చేపట్టాలని యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ), సొసైటీ ఫర్ ఎలక్ట్రానిక్ ట్రాన్సాక్షన్స్ అండ్ సెక్యూరిటీ ( సెట్స్)నిర్ణయించాయి.

అవగాహన ఒప్పందంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ, ఐవోటీ సెక్యూరిటీ, మొబైల్ డివైజ్ సెక్యూరిటీ, ఫైనాన్షియల్ నెట్ వర్క్ స్టైస్ సెక్యూరిటీ, హార్డ్ వేర్ సెక్యూరిటీ వంటి డీప్ టెక్, ఎమర్జింగ్ టెక్ రంగాల్లో రెండు సంస్థలు సంయుక్త పరిశోధనలు చేపడతాయి.

'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా సమాచార, సైబర్ భద్రతపై స్వావలంబనను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది

సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ సెక్యూరిటీ, క్రిప్టోగ్రఫీ లో ప్రాధాన్యతా రంగాలైన క్వాంటమ్ ర్యాండమ్ నంబర్ జనరేటర్, క్రిప్టో ఏపీఐ లైబ్రరీ, క్వాంటమ్ సేఫ్ క్రిప్టోగ్రఫీ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ పై రెండు సంస్థల శాస్త్రవేత్తలు, అధికారులు కలిసి పని చేస్తారు.

అవగాహన ఒప్పందం ప్రకారం యుఐడిఎఐ వ్యవస్థలో మాత్రమే కాకుండా ఇతర క్లిష్టమైన ఐటీ మౌలిక సదుపాయాల రంగంలో కూడా ఉపయోగించడానికి అనువైన పరికరాలు / ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి సెట్స్ , యుఐడిఎఐ అధికారులు సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టులను సిద్ధం చేసి అమలు చేయడానికి చేయడానికి కృషి చేస్తారు.

సుపరిపాలన సాధించడానికి దేశంలో అందుబాటులో ఉన్న విస్తృతమైన డిజిటల్ వ్యవస్థ ఉపయోగపడుతోంది. డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం అమలుకు ప్రాధాన్యత ఇస్తున్న భారతదేశం సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడం, నిరంతర అప్ గ్రేడ్ అంశాలపై దృష్టి సారించింది. ఆధార్ 2.0 కార్యాచరణ రూపకల్పన అంశంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు కీలకంగా ఉంటుంది.

యుఐడిఎఐ 1.36 బిలియన్లకు పైగా ఆధార్ నంబర్లను ప్రజలకు జారీ చేసింది. దేశంలో ప్రతిరోజూ 70 మిలియన్లకు పైగా ఆధార్ ఆధారిత ధృవీకరణ లావాదేవీలు జరుగుతున్నాయి. సంక్షేమం, సుపరిపాలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న 1,700 పథకాలు ఆధార్ ఆధారంగా అమలు జరుగుతున్నాయి.

# న్యూట్రిషన్ భద్రతకు ప్రాధాన్యతనివ్వాలి.. అజయ్ గోయల్



హైదరాబాద్, మార్చి 24:భారత దేశంలో ఆహార భద్రత దిశగా కృషి చేస్తున్న వేళ మనమంతా కూడా న్యూట్రిషన్ భద్రతకు ప్రాధాన్యత నివ్వాల్సి ఉందని వీట్ ప్రొడక్ట్స్ ప్రొమోషన్ సొసైటీ (డబ్ల్యూపీపీఎస్) ఛైర్మన్ అజయ్ గోయల్ అన్నారు. వీట్ ప్రొడక్ట్స్ ప్రొమోషన్ సొసైటీ (డబ్ల్యూపీపీఎస్), హైదరాబాద్‌లో హెల్త్ అండ్ వెల్‌నెస్ కోసం గోధుమలు, గోధుమ ఉత్పత్తులపై విజయవంతంగా ఓ సదస్సును కో–ఆర్గనైజర్లు, కో–స్పాన్సర్లు, నాలెడ్జ్ భాగస్వాములు, అసోసియేట్ పార్ట్‌నర్స్, ఇండస్ట్రీ సపోర్టర్ల మద్దతుతో నిర్వహించింది. కొవిడ్ కారణంగా పలు సంవత్సరాల విరామం తరువాత భౌతికంగా నిర్వహించిన మొట్టమొదటి సెమినార్‌గా ఇది నిలిచింది. ఈసందర్భంగా అజయ్ గోయల్ మాట్లాడుతూ గోధుమ ఆధారిత ఆహారంలో మ్యాక్రో మయు మైక్రో న్యూట్రియంట్స్ ఉంటాయన్నారు. ఈ సెమినార్ ద్వారా ఆ సామర్థ్యంను వెల్లడించే దిశగా అతిముఖ్యమైన ముందడుగు వేస్తున్నామన్నారు. భారత దేశంలో గోధుమ పరిశ్రమ వైవిధ్యమైనదని, అత్యంత శక్తివంతమైనదన్నారు. భారీ, చిన్నతరహా ఉత్పత్తిదారులు, ప్రాసెసింగ్ కంపెనీలు ఆధారపడ్డాయన్నారు. న్యూట్రిషన్, హెల్త్, సౌకర్యం కోసం మారుతున్న వినియోగదారుల అవసరాలను మనం అందుకోవాల్సి ఉందన్నారు.

# త్వరలో ప్రసారం కానున్న నాగపంచమి సీరియల్




నెల్లూరు మార్చ్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); నాగదేవతగా పాములను కొలిచే మనిషి, ఆ పామును చూడగానే విష సర్పంగా భావించి చంపేయ డానికి సిద్ధమవుతాడు. పగబట్టిన పాము, మనిషి బంధం చూపుతూ ఎన్నో కథలు చాలామందికి తెలుసు. సైన్స్ , అసలు పాములు పగబట్టవని , అదంతా ఉత్తిదే అని కొట్టి పడేస్తే, నమ్మకాలు మాత్రం అబ్బే, పాములు పగబడతాయి, తమకు అనుభవాలు న్నాయనే వారు కొందరు. పాములకు, మనుషులకు మధ్య ఈ పగ,ప్రతీకా రాలేనా ? ఇంకేమీ లేవా ? అని అంటే చాలానే ఉన్నాయి. ఆ బంధా లనే తాము చూపుతామంటూ స్టార్ మా వినూత్నమైన కథనంతో నాగపంచమి సీరియల్‌తో వస్తుంది. పాలు పోసి కాపాడవమ్మా అని నిర్మలమైన మనసుతో ప్రార్ధిస్తే చాలు తానున్నాననే నాగదేవత కథనంతో తీర్చిదిద్దిన ఈ సీరియల్ స్టార్ మాలో మార్చి 27 నుంచి రాత్రి 8 గంటలకు ప్రసారం కాబోతుంది.

ఈ నేపథ్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిగా భక్తుల పూజలనందు కుంటున్న నాగేంద్రుని పలు ఆలయాల తో పాటుగా అతి ముఖ్యమైన దేవాల యాలను సందర్శించే కార్యక్రమం పెట్టుకుంది స్టార్ మా లో ప్రసారం కానున్న నాగపంచమి సీరియల్ బృందం. దీనిలో భాగంగా ఈ రోజున నెల్లూరులో కనుపర్తిపాడు వద్ద ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంను సందర్శించింది ఈ బృందం. సంతానం లేని జంటలకు కొంగు బంగారంగా వెలుగొందుతుండటమే కాదు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు , ఎలాంటి దుష్టశక్తులూ తమ మీద పడకుండా నిత్యం తమను కాపాడతాడని ఈ ప్రాంత భక్తులు వల్లీదేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడిని దర్శించుకుంటుంటారు. ఈ దేవాలయాలను దర్శించి, భక్తులతో ముచ్చటించిన నాగపంచమి బృందం, ఈ నెల 27 నుంచి స్టార్‌మా లో ఈ సీరియల్ ప్రసారం కానుందని, గతంలో ఎన్నడూ చూడని నాగదేవత కథతో ఇది ప్రసారం కానుందని వెల్లడించింది. స్వామి వార్ల తీర్థ ప్రసాదాలను స్వీకరించిన ఈ బృందం మరో రెండు రోజుల పాటు వివిధ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలను సందర్శిస్తారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం తప్పదు...దుంపల కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు.

మహబూబాబాద్, మార్చి 24:(నేటినిజం ప్రతినిధి): ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడం బిజెపి పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనమని , దేశంలో రాహుల్ గాంధీకి వచ్చే ఆదరణను చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని పెద్ద వంగర మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుంపల కుమారస్వామి, సర్పంచ్ జగ్గునాయక్ ,రంగు మురళీ ,ముత్యాల పూర్ణ చందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సీతారాంనాయక్ , బిసి సెల్ మండల అ?యక్షుడు దాసరి శ్రీనివాస్ , మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు జాని , పన్నీరు వేణు, బాలాజి నాయక్, అనపురం శ్రీనివాస్ ,వెంకన్న , ఆవుల మహేష్, కందుల దేవేందర్ ,నారబోయిన రాంచరణ్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు అందరూ పాటుపడాలి

### -జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ




రాజన్న సిరిసిల్ల, మార్చి 24: అంతర్జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాంలో అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి శుక్రవారం హాజరై, అవగాహన ర్యాలీ నీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమము చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రాల్లో ప్రతి రోజు రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకస్మాత్తుగా బరువు తగ్గడం వంటి మొదలైన లక్షణాలతో ఆసుపత్రులకు వచ్చిన వారిని గుర్తించి, వారికి వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో, క్షయ వ్యాధి రహిత రాష్ట్రంగా ఉండడానికి ఎన్నో రకాల కార్యక్రమాలను, ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. క్షయ వ్యాధిని గుర్తించుటకై జిల్లాలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సిబి నాట్ యంత్రాన్ని వేములవాడ, ఎల్లారెడ్డిపెట్ హాస్పిటల్లో రెండు ట్రూనాట్ వంటి అధునాతన యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 8 మైక్రోస్కోప్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉన్నట్లు అనిపిస్తే వెంటనే ఆసుపత్రులకు వెళ్ళాలని అన్నారు. తద్వారా వ్యాధి మొదటి స్థాయిలోనే గుర్తించి దానికి సరైన వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా వేరే వారికి సోకే అవకాశం తక్కువగా ఉ ంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ సుమన్ మోహన్ రావు, హాస్పిటల్ పర్యవేక్షకులు మురళీధర్ రావు, డాక్టర్లు, ఆశలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


# ప్రతి ఇంటా సంక్షేమం.. ప్రగతి పథాన రాష్ట్రం



**రైతు బంధు**



రైతుబంధు పథకం ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే నగదు సాయాన్ని అందిస్తూ రైతులకు నిజమైన సాధికారత సాధించి పెడుతున్న పథకం. ఎకరానికి ఏటా రెండు విడుతలలో రూ.10 వేల పంట పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం.

**రైతు బీమా**



రాష్ట్రంలోని ప్రతి రైతుకు రూ.5 లక్షల జీవిత బీమా. 100 శాతం బీమా సొమ్ము చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం. రైతు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడమే లక్ష్యం.

**కాళేశ్వరం ఎత్తిపో తల**



ప్రపంచంలోనే అతి తక్కువ సమయంలో పూర్తి చేసిన అతి పెద్ద ఎత్తి పోతల పథకం. 45 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగు నీరు అంది స్తున్న పథకం. రాష్ట్రంలో సాగు భూమి విస్తీర్ణం 119 శాతం పెంపు..

**మిషన్ భగీరథ**



ప్రతి కుటుంబానికి సురక్షిత తాగునీరు ఉచితంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రంతెలంగాణ. మిషన్ భగీరథ కోసం 2 లక్షల కిలో మీటర్ల మేర పైప్‌లైన్లు. తెలంగాణను ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా ప్రకటించిన భారత ప్రభుత్వం.

**హరిత హారం**



పథకంతో 33% అటవీ విస్తీర్ణం సాధించే దిశగా అడుగులు వేస్తున్న తెలంగాణ. 12.63 లక్షల ఎకరాల్లో అడవులను పునరుద్ధరించినరాష్ట్ర ప్రభుత్వం. పట్టణాలు, నగరాల్లో 109 అర్బన్ అడవుల పెంపకం.

**దళిత బంధు**



అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షలు నేరుగా అందజేత. ఈ నిధులతో లబ్ధిదారులు తనకు నచ్చిన వ్యాపారం మొదలు పెట్టే అవకాశం. ఎలాంటి గ్యారంటీ అవసరం లేని దేశంలోనే అతి పెద్ద పథకం.

**ఆసరా పెన్షన్లు**



వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, ఎయిడ్స్, బోధకాలు రోగులుకు రూ.2016 మరియు వికలాంగుల పెన్షన్ రూ.3016 చెల్లింపు.

**పల్లె ప్రగతి**

ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ అందించడంతో పాటు డంప్ యార్డు, వైకుంఠధామం మరియు ప్రకృతి వనాలు ఏర్పాటు చేసిన ఒకే ఒక రాష్ట్రం. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతి నెలా రూ.256 కోట్ల 66 లక్షల నిధులు నేరుగా గ్రామీణ స్థానిక సంస్థలకు ప్రభుత్వం విడుదల చేస్తున్నది

**నిరంతర విద్యుత్ సరఫరా**



అన్ని రంగాలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు. 2014లో 7,778 మెగావాట్లు ఉన్న రాష్ట్ర విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 2021 నాటికి రెండింతల కంటే ఎక్కువై 17,305 మెగావాట్లకు చేరింది.

**కేసీఆర్ కిట్**



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన మహిళకు ఆడశిశువైతే రూ.13 వేలు, మగశిశువైతే రూ.12 వేలతో పాటు, 16 వస్తువులున్న ప్రత్యేక కిట్‌ను కెసిఆర్ కిట్' పథకం ద్వారా అందజేస్తున్నదీ.

**కళ్యాణలక్ష్మి/షాదిముబారక్**



18 ఏండ్ల నిండిన పేదింటి ఆడ పిల్లల పెండ్లికి ఏక మొత్తంగా రూ.లక్షా 116 అందజేత. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు వర్తింపు.

**మిషన్ కాకతీయ**



రాష్ట్రంలోని అన్ని చెరువులు, కుంటలు, చిన్న నీటి వనరుల పునరుద్ధరణ. 46,351 చెరువులు ఇప్పటికే పునరుద్ధరణ. భారీగా పెరిగిన భూగర్భ జలాలు, చేపల పెంపకం.

**డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు**



పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉచితంగా నిర్మించి ఇస్తున్న ఏకైక రాష్ట్రం. స్వంతస్థలం కలిగిన వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు దశలవారీగా మంజూరు చేస్తున్నది.

**కంటి వెలుగు**



రాష్ట్రంలో అంధత్వాన్ని నివారించటంలో అద్భుత ఫలితాలిస్తున్న పథకం. తొలి విడతలో1.5 కోట్ల మందికి ఉచిత కంటి పరీక్షలు. రోగులకు 41 లక్షల కండ్ల అద్దాల పంపిణీ. రెండవ విడతలో 86 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 14.46 లక్షల కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది.

**షీ టీమ్స్**



తెలంగాణలో మహిళల రక్షణ, భద్రతకు ప్రత్యేక పోలీస్ బృందాలు. మహిళలపై నేరాల పట్ల కఠిన వైఖరి.

**పట్టణ ప్రగతి**

ఏ రాష్ట్రంలో జరగని విధంగా పట్టణాభివృద్ధి తెలంగాణలో జరిగింది. టిఎస్-బిపాస్ తోఇండ్ల నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరమైంది. మున్సిపాలిటీల బడ్జెట్లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కేటాయిస్తున్నారు.అన్ని పట్టణాలలో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లను నిర్మిస్తున్నది.

## తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది


# ఏపీ అసెంబ్లీలో రెండు కీలక తీర్మానాలు

### -ఎస్టీల్లోకి బోయ, వాల్మీకి కులస్తులు
### -ఎస్సీల్లో కి దళిత క్రిస్టియన్లు
### -ఈ రెండు తీర్మానాలను కేంద్రానికి పంపుతున్నాం: సీఎం జగన్

అమరావతి మార్చ్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఏపీ అసెంబ్లీ లో రెండు కీలక తీర్మానాలు చేశారు. బోయ, వాల్మీకి కులస్తులను ఎస్టీల్లో చేర్చాలంటూ తీర్మానాన్ని ప్రవేశపె ట్టారు. దళిత క్రిస్టియన్లను ఎస్సీల్లో చేర్చాలంటూ మరో తీర్మానం చేశారు. ఈ రెండు తీర్మానాలను కేంద్రానికి పంపుతున్నామని సీఎం జగన్ తెలిపారు. గిరిజనులు, ఆదివాసీలకు ఈ తీర్మానాలతో ఇబ్బంది ఉండదని, మతం మారినంత మాత్రాన దళితుల స్థితిగతుల్లో మార్పురాదని, కావాలనే కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.చివరి రోజు ఏపీ అసెంబ్లీ సమావేశా ల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆఖరి రోజు కూడా టీడీపీ సభ్యులపై సస్పెన్షన్ వేటు పడింది. శుక్రవారం ఉదయం సభ మొదలైన వెంటనే స్పీకర్ తమ్మినేని సీతారాం(ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అయితే ప్రశ్నోత్తరాల సమయంలో టీడీపీ సభ్యుల ఆందోళనలతో రసాభాస చోటు చేసుకుంది. దీంతో టీడీపీ సభ్యులను స్పీకర్ సస్పెండ్ చేశారు.

ప్రశ్నోత్తరాల్లో భాగంగా నవరత్నా ల్లో పేదలందరికీ ఇళ్లలో భాగంగా 30 లక్షల మందికి ఇంటి స్థలాలు కేటాయించామని మల్లాదివిష్ణు తెలిపారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా అవినీతికి పాల్పడ్డా రంటూ ఆరోపించారు. మల్లాది విష్ణు వ్యాఖ్యలపై టీడీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. సభలో ఆందోళనకు దిగారు. పోడియం వైపు దూసుకెళ్లి నిరసన తెలిపారు. దీంతో స్పీకర్ టీడీపీ సభ్యులను ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# మా పార్టీ ఇప్పుడు చిల్లుపడిన నావ..

### -తెలివి గల రాజకీయ నాయకుడు ఈదుకుంటూ వెళ్ళిపోతారు"
### -వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు

న్యూ ఢిల్లీ మార్చ్ 24 (ఎక్సం ప్రెస్ న్యూ స్);: రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు వైసీపీ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. 'మా పార్టీ ఇప్పుడు చిల్లుపడిన నావ.. తెలివి గల రాజకీయ నాయకుడు ఈదుకుంటూ వెళ్ళిపోతారు'' అని వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కన్నా పెద్ద పదవిలో ఉన్న సజ్జల సీఎం జగన్ ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వాలని సూచించారు. 23 ఓట్లతో విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి అనురాధ కు ఆయన శు భాకాంక్షలు తెలిపారు.గతంలో పోలవరం పై సీఎం జగన్ రాసిన లేఖ ఇప్పుడు శాపం అయిందని, పోల వరంపై ముఖ్యమంత్రి చేసి ఉంటే బాగుండునని రఘురామ అన్నారు. బాబాయ్ కేసులు, ఇతర అంశాలపై దృష్టి పెట్టడంతో ఇప్పుడు ఇబ్బందులు వస్తున్నాయన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas.
**RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com